# పౌలువలె క్రొత్త కాపరులకు తర్ఫీతునివ్వండి

## యేసు ప్రభువు మరియు ఆయన అపొస్తలులు చేసినట్టుగా నాయకులకు నిర్దిష్టమైన పనికొరకు శిక్షణ నివ్వండి

పిల్లలకు బోధించేవారు E2b చదివి అధ్యయనం చేయాలి

**ప్రార్థన :** "దేవా నీ వాక్యాన్ని ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళడానికి మరియు పౌలువలె నాయకులున్న చోటనే వారికి శిక్షణనివ్వడానికి సహాయం చేయండి."



**వినండి!** ఒక శిక్షకుడు మొదట తన శిష్యులు చెప్పేదివిని వారి సంఘాల అవసరతలేమిటో తెలుసు కొంటాడు. మత్తయి 13:52లో చెప్పబడినట్టుగా ఒక శిక్షకుడు తన వద్ద దాచిఉంచిన వివిధ అధ్యయన పాఠాల నుండి, ప్రతి శిష్యునికి మరియు అతని సంఘానికి ఉన్న అవసరతలకు తగిన పాఠాలను ఇస్తాడు.

1. **మీ హృదయాన్ని మరియు మనసును దేవుని వాక్యంతో సిద్దపర్చుకొండి.**

**తీతు 1:5** చదివి, తీతు క్రేతు పట్టణంలో ఏం చేయాలని పౌలు కోరాడో తెలసుకొండి.

*(జవాబు : ప్రతి పట్టణంలోని సహవాసాలలో ఏది కొరతగా ఉందో ఆ అంశాలను దృష్టిలో ఉంచుకొని ఆయా సహవాసాలకు తగిన పెద్దలను తీతు నియమించాడు. పౌలు తీతును క్రేతు పట్టణంలో వదిలి వెళ్ళకముందు సహవాసాలలో కాపరి ధర్మాలను నిర్వర్తించగల పెద్దలకు తర్ఫీతు నివ్వగలిగేలా అతనికి శిక్షణ నిచ్చాడు)*

**2 దినవృత్తాంతములు 17:3–9లో** దూరవిద్య ద్వారా దేవుని వాక్యాన్ని బోధించడానికి ఒక ఉదాహరణ చూడండి.

- దేవుని వాక్యంలేని నగరాలకు దేవుని వాక్యం తీసుకొనివెళ్ళడానికి ఒక బోధకుల గుంపును రాజైన యెహోషాపాతు ఏర్పాటు చేశాడు.
- ఆ బోధకులు ప్రజలందరిని ఒక కేంద్ర ప్రదేశానికి తీసుకొని రాకుండా వారున్న చోటికే వెళ్ళి ఎక్కడున్న వారికి అక్కడనే దేవుని వాక్యాన్ని బోధించారు. ఈ రోజుల్లో కూడా ఆ పద్ధతి బాగా పనిచేస్తుంది. మరియు క్రొత్త సహవాసాలు విరివిగా ఏర్పడేలా సహాయం చేస్తుంది.
- ఆధునిక కాలంలో బోధకులు క్రైస్తవ నాయకులను రెండు రకాలుగా తయారుచేస్తున్నారు.

  1) తరగతి గదులలో పెద్ద సంఖ్యలో కూడుకున్న విశ్వాసులకు కావల్సిన పరిజ్ఞానమందిస్తూ బోధించడం.

  2) యేసు మరియు ఆయన అపొస్తలులు చేసినట్టుగా ఒక చిన్న గుంపులో విశ్వాసులతో సన్నిహితంగా ఉంటు వారిపట్ల శ్రద్ధ తీసుకొని తర్ఫీతు నివ్వడం.
- పరిణితి చెందిన సేవకులకు మరియు స్థిరపడిన సంఘాలకు తరగతి గదిలో బోధించడం అనువుగా ఉంటుంది. ఎందుకంటే వెంటనే దృష్టి ఉంచి చర్యతీసుకోవల్సిన అవసరాలు వారికుండవు.
- అనుభవంగల విశ్వాసులు మరియు నాయకులు లేని క్రొత్త సంఘాలకు ఆలస్యం చేయకుండా వెంటనే దృష్టి నుంచి, తీర్చవల్సిన ఆవశ్యకమైన అవసరాలుంటాయి గనుక యేసు మరియు ఆయన అపొస్తలుల విధానాన్ని పాటించి క్రొత్త నాయకులకు శిక్షణనివ్వడం వారికి అనువుగా ఉంటుంది.
- క్రొత్త సంఘాలను మరియు వారి నాయకులను అప్పుడే పుట్టిన శిశువులతో పోల్చవచ్చు. వారు చెప్పేది జాగ్రత్తగా విని వారి సహవాసాలలో ఉండే కొరతలను లోపాలను గుర్తించి దానికనుగుణంగా బోధించగల అనుభవమున్నవారు వారికి కావాలి.

**2 తిమోతి 2:2లో** పౌలు యొక్క శిక్షణాశృంఖలం (గొలుసు) లోని నాలుగు ప్రధాన బిందువులను గమనించండి. అవి

1) **పౌలు** : ఈ ఉపదేశాలు లేదా నియమాలు వ్రాసిన వాడు. అంతియొకయ సంఘంచేత పంపబడ్డాడు (అ.కా. 13:1-3)

2) **తిమోతి** : ఉపదేశాన్ని స్వీకరించినవాడు. ఇతరులకు శిక్షణ నివ్వడానికి ఎఫెసులో ఆగిపోయాడు (1 తిమోతి 13:1-5)

3) **నమ్మకమైన మనుషులు** : ఎఫెసులోను దాని చుట్టు ప్రక్కల ప్రదేశాలలోను జీవించేవారు-తిమోతి ద్వారా శిక్షణ పొందారు వారిలో ఎఫఫ్రా ఒకడు అతడు కొలస్సయిలోని క్రొత్త సంఘానికి కాపరిగా ఉన్నాడు (కొలస్సయి 4:12-13)

4) **ఇతరులు కూడ** : ఎఫఫ్రా తర్ఫీతు నిచ్చినవారు (కొలస్సయి 4:12-13)

అటువంటి ఫలప్రదమైన సేవ కొనసాగించడానికి మనం ఈ **క్రొత్త నిబంధన నియమాలు** అనుసరించాలి.

- **సంఘాలు** అపొస్తలులను పంపి క్రొత్త సంఘాలు స్థాపిచబడేలా చూడాలి. ఈ అపొస్తలులు ఎఫెసి 4:11-12లో దేవుడు ప్రతి సంఘానికి ఇస్తానని వాగ్దానం చేసిన “పంపబడినవారు”
- పౌలు 2 తిమోతి 2:2లో వ్రాసినట్టుగా **కాపరులు** ఆలస్యం చేయకుండా క్రొత్త కాపరులకు శిక్షణ నివ్వాలి.
- **శిక్షకులు** (తర్ఫీతు నిచ్చేవారు) :

1. తాము నేరుకొన్న విషయాలను ఆచరణలో పెట్టడానికి భవిషత్తులో ఏదో ఒక అవకాశం వస్తుందని ఎదురు చూడకుండా వెంటనే ఆచరించే శిష్యులు వారికి కావాలి.

2. ఒక వ్యక్తి కాపరి బాధ్యతలు నిర్వర్తించే పెద్దగా మారడానికి కేవలం క్రొత్త నిబంధన నియమాలు పాటిస్తేచాలు. వాటికి మానవ నియమాలు కలిపితే ఒక సహవాసానికి కాపరిగా ఉండే సామర్థ్యం దేవుని నుండి పొందినవారు ఆ పని కొరకు ఎన్నుకోబడకుండా వదిలేయబడతారు (తీతు 1:5-9).

- **శిక్షణపొందేవారు** (కాపరులుగా శిక్షణ పొందేవారు)

1) తమకు శిక్షణనిస్తున్న వారితో కలిసి రూపొందించుకొన్న కార్యక్రమాలను తమ సంఘాలలో వెంటనే అమలుచేసే వారై ఉండాలి.

2) ఆలస్యం లేకుండా వెంటనే క్రొత్తనాయకులకు శిక్షణ నివ్వడం ప్రారంభించాలి. క్రొత్త సంఘాల అభివృద్ధిని కొనసాగించాలి. అయితే ఒక క్రొత్త సంఘాన్ని స్థాపించడానికి నాయకుడు తన సంఘాన్ని శాశ్వతంగా వదిలి వెళ్ళవల్సిన అవసరం లేదు. అ.కా. 13 మరియు 14వ అధ్యాయాలలో వివరించినట్టుగా పౌలు మరియు బర్నబాల వలె తమ స్వంత సంఘానికి తిరిగి రావచ్చు.

**2. మీ జతపనివారితో కలసి మీ సంఘం వారమంతా చేయవల్సిన పనుల ప్రణాళిక తయారు చేయండి.**

- మీరు నివసిస్తున్న ప్రదేశం దగ్గర్లో ఉన్న సంఘాలలో ఎవరికి కాపరి అవసరమో నిర్ధారించండి. సహవాసానికున్న అవసరతలను శ్రద్ధతో గమనించి తగిన విధంగా బోధించి వారిని ముందుకు నడిపించగల కాపరులుగా ఉండగల పెద్దలను తీతు ప్రతి సంఘంలో ఎంపిక చేసి వారికి శిక్షణ నిచ్చాడు.
- ఒక వేళ ఆ సహవాసాల కొరకు క్రొత్త నాయకులకు ఎవరూ శిక్షణ ఇవ్వనట్టయితే ఎవరు ఆ పని చేయాలో ప్రార్ధనా పూర్వకంగా నిర్ణయించండి.
- మీరు కానీ లేక ఇతర కాపరులుగానీ ఎవరికైతే శిక్షణనివ్వాలని అనుకొంటున్నారో వారిని కలిసి మాట్లాడండి. పౌలువలె శిక్షణా శృంఖలాన్ని ఏర్పర్చగల విధానంలో మీ తర్ఫీతును కొనసాగించండి ఆ శృంఖాలానికి శాఖలు కూడా ఏర్పడతాయి.

- క్రొత్త నాయకులు తమ కుటుంబాలను మరియు ముఖ్య స్నేహితులను కాపరులుగా నడిపించడం వెంటనే ప్రారంభించాలి.

**3. మీ జతపనివారితో కలిసి రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించండి.**

ప్రస్తుతావసరాలు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

యెహోషాపాతు యొక్క బోధకులను గూర్చిన కథను చెప్పండి. మరియు ఆ కథను గూర్చి పాఠం మొదటి భగంలో ఇవ్వబడిన అంశాలను వివరించండి.

పౌలు తీతును క్రేతులో ఎందుకు వదలి వచ్చాడో వివరించండి. మరియు తీతువలె మీ సంఘంలోని శిక్షకులు కూడా ఎలా పనిచేయగలరో వివరించండి.

2 తిమోతి 2:2లో వివరించబడిన శిక్షణా శృంఖలంలోని నాలుగు ప్రధాన బిందువులను గూర్చి జాగ్రత్తగా వివరించండి. అదే విధమైన అభివృద్ధిని మీ సంఘం కూడా కొనసాగించడానికి దేవుడు ఏ విధంగా సహాయపడ్తాడో వివరించండి.

వారమంతా చేయడానికి మీరు రూపొందించిన పనుల ప్రణాళికను ప్రకటించండి.

తాము తయారుచేసిన కవితలను లేదా నాటికను ప్రదర్శించమని ప్రశ్నలను అడగమని పిల్లలను కోరండి.

ఇద్దరు లేదా ముగ్గురు ఒక గుంపుగాచేరి ప్రార్థించి, ప్రణాళికలను ఖరారు చేసుకొని, ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి 1 కొరింథి 11:34 చదవండి.

కొరింథీయులు ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించినప్పుడు, మామూలుగా భోజనం చేసినట్టుగా కడుపునిండా తినేవారనీ కొన్నిసార్లు దానిలోని ఆత్మీయ అంశంకన్నా భోజనానికే ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చేవారనీ వివరించండి. మనం ఆ పవిత్రమైన కార్యాన్ని ఆచరిస్తున్నప్పుడు యేసు సన్నిధి మన మధ్యనున్నదని గుర్తించి గౌరవించాలి.

పౌలు ఇచ్చినటు వంటి శిక్షణా విధానంలో శిక్షణ పొందిన అనుభవం విశ్వాసులెవరికైనా ఉంటే వారు పంచుకోవాలి.

**కవిత :** *అపవాది తన చేతులు నలుపుకొంటాడు తన వడపోత అనుమానమేలేని బోధకుల హృదయాలలో తన ఎత్తుగడలువేసి ప్రారంభిస్తాడు. విద్యార్జనను ప్రక్క దారి పట్టిస్తాడు. వంకరగా నవ్వుతాడు, అగ్ని బాణం వేస్తాడు.*

*దానికే "మానవ జ్ఞానం" అనే పేరు పెడతాడు. తాము జ్ఞానులమనుకొనేవారికి అది సూటిగా తగులుతుంది. చక్కగా పని చేస్తుంది.*

**కంఠత వాక్యం :** తీతు 1:5.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net